
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
సూర్యాపేట
5
శనివారం 15 జూన్ 2024



ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుత	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	504.60 (122.6854)	నిల్	800
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	637.60 (2.60)	559	84.39
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	100.98 (0.82)	227	50

ప్రాజెక్టుల నీటిమట్టం

చికెన్ ధరలు | లైవ్ : రూ.160 | డ్రెస్ : రూ.230 | స్కిన్‌లెస్ : రూ.250



రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మంత్రి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వీరేశం, అధికారులు

ఉదయసముద్రం ఎత్తిపోతల పనుల్లో కదలిక

- నాలుగునెలల్లో పూర్తిచేస్తామంటున్న మంత్రి వెంకట్‌రెడ్డి
- ప్రధాన ఆటంకమైన భూసేకరణకు ప్రత్యేక కార్యాచరణ
- 16ఏళ్లుగా పెండింగ్‌లో లక్ష ఎకరాలకు నీరిచ్చే పథకం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జాప్యమని విమర్శలు

బ్రాహ్మణవెల్లెంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం పనుల పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నాలుగు నెలల్లో అసంపూర్తిపనులన్నీ పూర్తిచేసి పంటల సాగుకు నీరివ్వాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం కదులుతోంది. 2008లో పునాదిరాయి వేసిన ఈ పథకం 16 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా పూర్తికాలేదు. ఐదేళ్ల గడువులోగా పనులు పూర్తిచేసి సాగునీరివ్వాలనే లక్ష్యంతో చేపట్టినా, ప్రభుత్వాలు మారడం, ఆక్రమంలో ఈ పథకానికి ప్రాధాన్యం దక్కకపోవడం నిర్దేశిత అయకట్టు రైతులకు శాపంగా మారింది. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరు చేయించిన ఈ పథకం ఇప్పటికీ పూర్తవకపోవడంపై అసంతృప్తితో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్షించారు. రానున్న నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్ట్ పనులన్నింటినీ పూర్తిచేసి సాగునీరివ్వాలని లక్ష్యం నిర్దేశించారు. తాజాగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ హరిచందన, సాగునీటిపారుదలశాఖ ఎస్ఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి బ్రాహ్మణవెల్లంల వద్ద ఉన్న పంప్‌హౌస్, రిజర్వాయర్‌ను శుక్రవారం పరిశీలించి పరిస్థితిని ఆరా తీశారు. పనుల వేగవంతానికి అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ఏఎమ్మార్పీ ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరందుతుంది. నల్లగొండ సమీపంలోని పానగల్‌లోని ఉదయ సముద్రం రిజర్వాయర్ నుంచి అండర్ టన్నెల్ ద్వారా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల వద్ద నిర్మించే రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి కుడి, ఎడమకాల్వల ద్వారా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చేలా పథకాన్ని రూపొందించారు. నార్కట్‌పల్లి, నల్లగొండ, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, శాలిగౌరారం, కట్టంగూరు మండలాల్లో ఆయకట్టు ఏర్పడుతుంది.

శంకుస్థాపన చేసి 16 ఏళ్లు

ఉమ్మడి రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2008లో ఈ పథకాన్ని మంజూరు చేయించి, శంకుస్థాపన చేశారు. తొలుత రూ.561.96 కోట్ల అంచనా వ్యయంతో కాంట్రాక్ట్ ఏజెన్సీ పనులు చేపట్టింది. అప్పటి నిబంధనల ప్రకారం 2013 చివరి నాటికి పనులన్నీ పూర్తవ్వాల్సి ఉంది. నిర్దిష్ట గడువు ప్రకారం పనులు పూర్తికాకపోవడంతో మరో రెండేళ్ల గడువు పెంచారు. ఆతర్వాత కూడా పనుల్లో వేగం లేకపోవడం, తెలంగాణ ఏర్పాటయ్యాక ప్రభుత్వం నుంచి కూడా ఒత్తిడి లేకపోవడంతో 2021 వరకు పనులు మందకొడిగా సాగాయి. ప్రధానంగా భూసేకరణ జాప్యం అవడంతో కాల్వల నిర్మాణాలు ముందుకు సాగలేదు. పనులపై సమీక్ష చేపట్టిన గత ప్రభుత్వం ఈ పథకంలో అంతర్భాగంగా చేపట్టాల్సిన గుడిపల్లివాగు, శేషాయపల్లివాగు, కనగల్‌వాగులపై చేపట్టాల్సిన ఆఫ్‌లైన్ రిజర్వాయర్ల నిర్మాణాలను ఆర్థికంగా, సాంకేతికంగా సాధ్యమవడం లేదనే కారణంతో తొలగించారు. పనులు వేగం పెరగాలంటే పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతిపాదనలు సవరించాలనే ప్రతిపాదనలను ఆమోదించి 2021లో రూ.674.67కోట్లకు అంచనా వ్యయం పెంచారు. ఎన్నికల నేపథ్యంలో 2023, మే 6న పంప్‌హౌస్‌లో రెండు పంపుల ట్రయల్‌రన్ నిర్వహించినా, కాల్వల పనులు పూర్తి కాకపోవడంతో భూములకు నీరివ్వలేకపోయారు.

పనుల పరిస్థితి ఇదీ

ఈ ప్రాజెక్టు కింద 6.9కిలోమీటర్ల అప్రోచ్‌కాల్వ, 10.625 కిలోమీటర్లు అండర్ టన్నెల్ పనులు వందశాతం పూర్తయ్యాయి. 0.302 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టిన బ్రాహ్మణవెల్లంల రిజర్వాయర్ నిర్మాణం కూడా దాదాపు పూర్తయింది. రిజర్వాయర్ వద్ద కుడి, ఎడమకాల్వలకు సంబంధించిన గేట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. రిజర్వాయర్ సిస్టర్న్ కూడా దాదాపు పూర్తయింది. 6.5 కిలోమీటర్ల మేర చేపట్టాల్సిన ఎడమ ప్రధానకాల్వ 4.660కిలోమీటర్లు పూర్తవగా, మరో రెండు కిలోమీటర్ల మేర చేపట్టాల్సి ఉంది. ఎడమప్రధాన కాల్వకు సంబంధించి 25.530కిలోమీటర్లకు కేవలం 9.07 కిలోమీటర్లే పూర్తవగా, ఇంకా 16 కిలోమీటర్ల కాల్వ పనులు పూర్తవ్వాల్సి ఉంది. వీటికి తోడు డిస్ట్రిబ్యూటరీ కాల్వలు, మైనర్లు, సబ్‌మైనర్ కాల్వలకు సంబంధించి దాదాపు 380కిలోమీటర్ల మేర తవ్వాల్సి ఉండగా, 25 కిలోమీటర్లకు లోపే కాల్వలు పూర్తయ్యాయి. మిగిలిన పనులు భూసేకరణ సమస్యలతో నిలిచాయి. పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాల్వల పనులన్నీ కూడా భూసేకరణతోనే ముడిపడి ఉండడంతో దీన్ని వేగవంతంగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం ప్రస్తుతం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. కాల్వలు, రిజర్వాయర్ నిర్మాణానికి ఇప్పటివరకు 1,522 ఎకరాల భూమి సేకరించగా, ఇంకా 2,331 ఎకరాలు సేకరించాల్సి ఉంది. రైతులకు చెల్లించే ధర విషయంలో సంతృప్తి లేకపోవడం వల్లే భూసేకరణకు ఆటంకాలు కలుగుతున్నాయి. మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు కోరుతుంటే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ విలువ ఆధారంగా ఇస్తామని గత ప్రభుత్వం చెప్పడంతో భూసేకరణ ముందుకు సాగలేదు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా నిర్వాసితులకు సంతృప్తి కలిగే ధర ఇప్పించి, ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.



పంపుహౌస్ పనులపై కలెక్టర్ హరిచందనతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

మంత్రి ఆదేశంతో కదిలిన యంత్రాంగం

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లో రానున్న నాలుగు నెలల్లో పూర్తిచేయాలనే లక్ష్యాన్ని తాజా సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా అధికారులకు నిర్దేశించారు. పథకం పూర్తి కావడానికి అవసరమైన దాదాపు రూ.500కోట్ల నిధులను మంజూరు చేయిస్తానని, భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అందుకు రైతులతో మాట్లాడి వారి అంగీకారం తీసుకునేందుకు కలెక్టర్ హరిచందన, ఆర్డీవోలు, భూసేకరణ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించిన అధికారులు వీలైనంత త్వరగా నిర్వాసితులతో సమావేశాలు నిర్వయించాలని నిర్ణయించారు.

నాలుగు నెలల్లో పనులు పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

బ్రాహ్మణ వెల్లెంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పూర్తి చేస్తే నా జన్మ ధన్యమైనట్లే. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ పథకాన్ని మొదలుపెట్టాం. గత ప్రభుత్వం పూర్తి వివక్షతో వ్యవహరించి దీన్ని పక్కనపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పనులు మొదలు పెట్టించాం. రానున్న నాలుగు నెలల్లో ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేసి సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకొచ్చి నీళ్లు విడుదల చేయిస్తాం. కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనుల పూర్తికి కృషి చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎన్ని నిధులు అవసరమైనా ఇచ్చేందుకు సీఎం, ఇరిగేషన్ మంత్రి సిద్ధంగా ఉన్నారు. ఎలాంటి కొరత లేకుండా పనులు పూర్తిచేయిస్తాం.







పారకుల కూపీ

డైట్‌ను మింగేద్దామని?

- సర్కారు దవాఖానాలో డైట్ కాంట్రాక్ట్ కోసం అడ్డదారులు
- కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు పుట్టుకొచ్చిన కొత్త సంఘం
- రాజకీయ నేతల జోక్యంతో జోరుగా పైరవీలు

జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో రోగులకు నిత్యం అందించే డైట్ కాంట్రాక్టు దక్కించుకునేందుకు కొందరు అడ్డదారిలో యత్నిస్తున్నట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న కాంట్రాక్టర్ గడువు ముగియడంతో ఉన్నతాధికారులు సీనియర్ సమభావన సంఘాలకు బాధ్యతలు అప్పగించాలని యోచించగా, ఈ సంఘాలను కాదని కొత్తగా పుట్టుకొచ్చిన సంఘానికి కాంట్రాక్ట్‌ను అప్పగించేందుకు చకచకా పావులు కదులుతున్నాయి.

- నల్లగొండ

ప్రభుత్వాస్పత్రిలో ప్రస్తుతం ఉన్న డైట్ కాంట్రాక్ట్ గడువు గత మే నెల 30వ తేదీతో ముగిసింది. ఆ సమయంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో గడువును జూలై నెలాఖరు వరకు పొడిగించారు. కాంట్రాక్ట్ గడువు ముగిశాక జిల్లా అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం సీనియర్ సమభావన సంఘాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఒకానొక సమయంలో జిల్లా జైళ్లశాఖకు ఈ బాధ్యతలు అప్పగించే ప్రయత్నం చేశారు. అయితే జైళ్ల శాఖ ఆ కాంట్రాక్ట్ తమ వల్ల కాదని, ఖైదీలకు ఆ బాధ్యత అప్పగిస్తే కొత్త సమస్యలు వస్తాయని భావించి వెనకడుగు వేసింది. ఇదిలా ఉండగా, ఈ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు కొందరు అడ్డదారిలో యత్నిస్తున్నారు. డైట్‌గా ఒక్కో రోగికి రోజుకు రూ.120 విలువైన పౌష్టికాహారం అందించాలి. ఉదయం టిఫిన్‌గా కిచిడి, బ్రెడ్, అరటిపండు, మధ్యాహ్నం అన్నం, కూర, చారు, గుడ్డు ఇవ్వాలి. రాత్రి పూట రోగులకు చపాతి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వాస్పత్రిలో 550 పడకలు ఉన్నాయి. ప్రతీరోజు రోగులతో పాటు అందులో పనిచేసే సిబ్బందికి, మెడికల్ కళాశాల వైద్యులకు సైతం డైట్ అందించాల్సి ఉంటుంది. డైట్ కాంట్రాక్టర్ అందజేస్తున్న ఆహారం నాణ్యంగా లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దుర్వాసనతో కూడిన భోజనం వడ్డిస్తున్నారని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఇటీవల పలువురు ఇన్‌చార్జీ సూపరింటెండెంట్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు

సీనియర్ సమభావన సంఘానికి డైట్ కాంట్రాక్ట్‌ను అప్పగించాల్సి ఉండగా,ఈ కాంట్రాక్ట్‌ను పొందేందుకు ఓ కాంట్రాక్టర్ రాజకీయపలుకుబడితో మునిసిపాలిటీ, మెప్మా అధికారులపై ఒత్తిడి తెచ్చి ఓ కొత్త సమభావన సంఘాన్ని సృష్టించినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ సంఘాన్ని మే నెలాఖరులోనే రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. ఈ సంఘంలో కాంట్రాక్టర్‌కు సంబంధించిన కుటుంబ సభ్యులే సభ్యులుగా ఉన్నారు. మునిసిపాలిటీతో పాటు మెప్మా అధికారులు అతడికి సహరిస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది. సంఘం ఏర్పాటులో మెప్మా అధికారులు మునిసిపాలిటీ అధికారులదే బాధ్యత అంటుండగా, మునిసిపాలిటీ అధికారులు మాత్రం తమకు ఏమీ తెలియదనడం గమనార్హం. జిల్లాలో వందలాది సీనియర్ సమభావన సంఘాలు ఉండగా, కొత్త సమభావన సంఘానికి డైట్ కాంట్రాక్ట్ దక్కేలా కలెక్టరేట్‌కు ఫైల్‌ను పంపించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిసింది. కొత్తగా పుట్టుకువచ్చిన సంఘం నిర్వాహకుల వెనుక కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్లు వినికిడి. మెప్మా అధికారులు మొక్కుబడిగా కొన్ని సీనియర్ సమభావన సంఘాలకు లేఖలు రాసినట్టు చెప్పడంతోపాటు వారు స్పందించకపోవడంతోనే కొత్త సంఘానికి కాంట్రాక్ట్ అప్పగించాలని తెరచాటున యత్నిస్తున్నట్టు వినికిడి.

సీనియర్ సమభావన సంఘానికి బాధ్యతలు

గత మే నెల 30తో డైట్ కాంట్రాక్ట్ ముగిసింది. ఎన్నికల కోడ్ ఉండటంతో జూలై 30 వరకు గడువు పొడిగించారు. సీనియర్ సమభావన సంఘాలకు డైట్ బాధ్యత అప్పగించాలని నిర్ణయించాం. ఇప్పటికే కలెక్టర్ ఈ విషయంపై సూచనలు కూడా చేశారు. అయితే మునిసిపాలిటీ, మెప్మా అధికారులు ఎవరిని ఎంపిక చేశారనేది తనకు తెలియదు.

- డా.రమణమూర్తి, నల్లగొండ ప్రభుత్వాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్

చెక్ పెట్టేనా?

రాజకీయ నాయకుల జోక్యంతో గత నెలలో పుట్టుకువచ్చిన సమభావన సంఘానికి ఉన్నతాధికారులు చెక్‌పెడతారా? లేదా? అని మునిసిపాలిటీ, మెప్మాలో జోరుగా చర్చ సాగుతోంది. కొత్త సంఘాన్ని నిబంధనలకు విరుద్ధంగా సృష్టించారని, దీనికి వెనుక లక్షల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం. మెప్మా అధికారులు ఒకటి రెండు రోజుల్లో ఫైల్‌ను కలెక్టరేట్‌కు పంపించాలని చూస్తున్నట్టు శాఖలో గుసగుసలు వినపడుతున్నాయి.

కలలు కనండి... సాకారం చేసుకోండి

రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

బీ.వెల్లెంల జడ్పీహెచ్ఎస్‌లో బడిబాట ప్రారంభం



బీ.వెల్లెంల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ టౌన్, నార్కట్‌పల్లి, జూన్ 14: దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు.. ప్రతీ విద్యార్థి పెద్ద పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేలా పట్టుదలతో చదవాలని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వర్తమాన సమాజంలో చదువుతోనే అభివృద్ధి.. చదువుకుంటేనే ఉపాధి.. అనే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని ఆయన స్వగ్రామం బీ.వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. ఇదే పాఠశాలలో తాను 7వ తరగతి వరకు చదువుకున్నానని గుర్తుచేస్తూ ఈ పాఠశాల జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా మారాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతీ విద్యార్థి ఐఏఎస్, ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో చదవాలని, బీ.వెల్లెంల నుంచి ఒక్కరైనా ఆ స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం కునారిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో ఇంజనీరింగ్ కళాశాలలు మూతపడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉనికికే ప్రమాదంగా పరిణమించిన ప్రైవేటు విద్యా వ్యవస్థను పెకిలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాలల అభివృద్ధికి తమ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.600కోట్లు కేటాయించిందని, నల్లగొండ జిల్లాకు రూ.48కోట్లు కేటాయించిందన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. త్వరలో 13వేల టీచరు పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు.అంతకుముందు నల్లగొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చర్లపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలకు చెందిన 100మంది విద్యార్థినులకు సినిమాటోగ్రఫీపై నిర్వహించిన శిక్షణలో సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఈఈ అజయ్‌కుమార్, ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తుల ఊశయ్య, పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బండ సాగర్‌రెడ్డి, చిరుమర్తి యాదయ్య పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి





వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్‌మిత్తల్, పాల్గొన్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిత్తల్

సూర్యాపేట(కలెక్టరేట్), జూన్ 14: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి భూసమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిత్తల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి యాదాద్రి భువనగిరి, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్ల పరిధిలో దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల భూసమస్యల పెండింగ్ దరఖాస్తులు 7,093 ఉన్నాయని, వాటిని 10 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో వేణుమాదవ్, తహసీల్దార్లు శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. సూర్యాపేట జిల్లాను డ్రగ్స్‌రహిత జిల్లాగా మార్చడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ జిల్లాలోని చెక్‌పోస్టులవద్ద వాహనాలను చెక్ చేయాలన్నారు. డ్రగ్స్‌గంజాయి వంటి పదార్థాల రవాణాను అరికట్టడానికి ఆర్టీఐ అధికారులు,ఎక్సైజ్,పోలీస్ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో సతీష్‌కుమార్,జడ్పీసీఈవో అప్పారావు,డీఆర్‌డీవోమధుసూదన్‌రాజు, డీఎంహెచ్‌వో కోటాచలం,ఆర్డీవోలు వేణుమాదవ్, సూర్యానారాయణ, సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, టీపీవో సురేష్, డీడబ్ల్యూవో వెంకటరమణ,డీఈవో అశోక్,డీఐఈవో పాల్గొన్నారు.

కొండపైన
ఏఈవోల బదిలీలు?
- తర్వాత సూపరింటెండెంట్లే!
- స్థానికంగా విస్తృత ప్రచారం
- అధికారుల దాటవేత
●6లో..

వయోవృద్ధులకు
ఫిజియోథెరపీ
- జిల్లా ఆస్పత్రుల్లో సేవా కేంద్రాలు
- బాధితులకు తప్పుతున్న ఆర్థిక భారం
- ఉమ్మడి జిల్లాలో నిత్యం 60 మందికి సేవలు
●7లో..

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

అదనపు కలెక్టర్ ప్రియాంక



కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

గరిడేపల్లి, జూన్ 14: విద్యార్థులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఇష్టంతో చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు డిజిటల్ బోర్డులను ప్రారంభించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని, బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించడమే కాకుండా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో మెరుగైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో వనజ, తహసీల్దార్ బండ కవిత, ఎంఈవో చత్రునాయక్, ఎంపీటీసీ షేక్ మున్నీసా, చాంద్‌మి యా, ఎంపీవో షేక్ మౌలానా, ఏపీఎం శ్రీనివాస్, ఏఈ కుర్మయ్య, ఏపీవో సురేష్, ప్రధానోపాధ్యాయురాలు ఎం.సువర్ణ, పి.ఉమా, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు, కళాకారుడు బాదె నర్సయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణంతో మెరుగైన సేవలు

న్యాయమూర్తి పర్వీన్ కౌసర్

తుంగతుర్తి, జూన్ 14: తుంగతుర్తిలో కోర్టు నిర్మాణంతో మెరుగైన సేవలు అందుతాయని న్యాయమూర్తి పర్వీన్ కౌసర్ అన్నారు. భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కోర్టుకు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టునిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, కుమారస్వామి, చంద్రమౌళి,హరిచరణ్, ప్రతాప్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో కోర్టు భవన స్థలాన్ని పరిశీలిస్తున్న పర్వీన్ కౌసర్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం నంబ్యర్ 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, దానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 26-06-2024 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 19-862 , గ్రౌండ్ ఫ్లోర్,హనుమాన్‌పేట,సాగర్ రోడ్,మిర్యాలగూడ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NAKRLPJ2312020009	LINGARAJU RAVULA	NAKRLPJ2312190003	YADAIAH GUNDE
NAKRLPJ2312050001	GYARA KALYANI	DEVKDPJ2312200005	ANGOTHU RAMESH
MRLGDPJ2312060001	SAIDULU JILLA	NLGNDPJ2312200005	SHEKAR PAMANJGUNDLLA
MRLGDPJ2312060002	BADRU GUGULOTHU	HALYAPJ2312200001	SHABBIR SHAIK
HALYAPJ2312060012	SAIDULU THUTIPALLY	MRLG2PJ2312200002	NAGAMANI SARIKONDA
HUZRNPJ2312070005	SAIDU BANOTHU	MRLGDIP2303200001	RAVINDRA CHARI GADAGOJU
NAKRLPJ2312070004	BIXAMAIAH DOMALAPALLY		
MTHKUPJ2312070007	VIJAY KUMAR SADULA	BHONGPJ2312200002	GORLA MAHENDER
NLGNDPJ2312080003	KATHOJU VAMSI CHARY	NAKRLPJ2312200002	KRISHNA VTKOORI
MRLG2PJ2312080002	RAMESH CHOUGANI	HUZRNPJ2309200006	PANDU BANOTHU
MRLGDPJ2312080006	JYOTHI REVURI	HUZRNPJ2312200010	KASIM SHAIK
HUZRNPJ2309090004	MAGATHA MALOTH	SRYPTPJ2312200002	MANIKANTA KODURU
HUZRNPJ2312110008	RAJESWARI BOLLEDDU	HUZRNPJ2312210003	RAVINDRA NAIK DHARAVATH
NAKRLPJ2312110008	YADAIAH GUNDE		
HALYAPJ2312110016	PARASURAM RAVULA	NAKRLPJ2312210001	VENKANNA KANDUKURI
NAKRLPJ2312120008	MOHAN BABU KADIRE	MTHKUPJ2312210005	RAJU MEDA
VLIGNPJ2312120002	VENKATESHAM SHIVARATHRI	NAKRLPJ2309210009	KHASIM SAB SHAIK
		MRLGDPJ2312210006	NAGARAJU IRGIDINDLA
HUZRNPJ2312120003	VINOD BUDIGA	DEVKDPJ2312210004	BABU RAM KETHAVATH
MRLGDPJ2312120001	CHINNA SAIDULU PALLA	HALYAPJ2312210010	SHANKAR MOGATHALA
NLGNDPJ2312120005	SAIDULU NAGELLI	MRLGDPJ2312220006	SRINU POLAGANI
VLIGNPJ2312130004	VENKAT REDDY SAMA	BHONGPJ2312220001	JAGAN BODASU
DEVKDPJ2312130004	SRIRAMULU RAMAVATH	DEVKDPJ2312220004	BIKAN SINGH MUDAVATH
MRLG2PJ2312130009	MADHU MACHA	HUZRNPJ2312220003	ANJALI DEVI AMAROJU
NLGNDPJ2312130001	VIKRAM VALKI	NAKRLPJ2312220005	GOPI KORIVI
HUZRNPJ2312130005	EDUKONDALU KETHEPALLY	MRLG2PJ2312220002	KONDETI RENUKA
HUZRNPJ2312130007	SAIDULU NALABOTHULA	HUZRNPJ2312220002	RAVIKUMAR PATTETI
SRYPTPJ2309130004	SHIVAMMA ORUSU	SRYPTPJ2309230002	SHANKAR BOOKYA
BHONGPJ2312130002	KOTA NARESH	BHONGPJ2312230001	RAMAKRISHNA DEVANABOINA
HALYAPJ2312130001	RAMAVATH MOHAN		
MRLGDPJ2309130006	VINOD YEPURI	BHONGPJ2312230002	GOUSE PASHA MD
HUZRNPJ2312130006	CHANDAR RAO ADAVAT	MRLGDPJ2312260002	SHANMUKA CHARY BODDUPALLY
MRLG2PJ2312130010	JANPATI SHRINU		
NLGNDPJ2312130002	VIKRAM VALKI	NAKRLPJ2309270001	SAIDULU VEMULAKONDA
HUZRNPJ2312140001	PANUGOTHU SARADA	NLGD2PJ2312270006	ASHOK VANTEPAKA
SRYPTPJ2312140001	SRIKANTH PERALA	MRLG2PJ2312270005	EDUKONDALU SUREPALLY
HUZRNPJ2312150002	SAIDULU RANAPANGU	HUZRNPJ2312270002	LAKSHMINARAYANA CHALLA
HUZRNPJ2312150004	PAGIDIMARRI CHANDRASHEKAR	SRYPTPJ2312270003	PRAVEEN PENDRA
		NAKRLPJ2309280003	DURGAIAH GYARA
HUZRNPJ2312150007	NARASIMHA MURTHY PAPOLU	MRLGDPJ2312280005	RAMA ANIMIREDDI
		HUZRNPJ2312280002	BUJJI BANAVATH
HUZRNPJ2312160002	SRINU PAMULA	MRLGDPJ2312280004	HUSSEN MUDAVATH
NAKRLPJ2309160017	NAGAMANI BATHUKA	DEVKDIP2312280001	KIRAN KUMAR PAGIDIMARRY
NAKRLPJ2312160007	JAMMU MALLESH		
HUZRNPJ2312160005	SAIDULU BHUKYA	NAKRLPJ2312290002	SAIDULU ADIMULL
MRLG2PJ2312160005	NARESH RAMAVATH	MRLGDPJ2312300008	SUNITHA TANNERU
SRYPTPJ2312180001	SAIDULU CHINTHA	MTHKUPJ2312300005	ANIL BISU
HUZRNPJ2312180008	VIJAY KUMAR KAMALLA	DEVKDPJ2312300005	SRINIVASA REDDY THELURI
SRYPTPJ2312180012	SARITHA MARIPALLI	HUZRNPJ2309300004	VEERAMMA KOMMARABOYINA
NAKRLPJ2312180002	SATHYANARAMMA PANNALA		
NAKRLPJ2312190007	RAMESH INDRAKANTI	VLIGNPJ2312300007	VASANTHA VEERLAPALYY
BHONGPJ2312190003	RAMAKRISHNA DEVANABOINA	CHOPLPJ2312300005	SRIKANTH GUNTOJU
		MRLGDPJ2312300003	VENKAMMA NUKAPANGU
MRLGDPJ2312190001	NAGARAJU KUNCHAM	HUZRNPJ2312310001	VASAVI SHIRISHA GUGGILAM
MTHKUPJ2312190006	RAJU MEDA		
HUZRNPJ2312190002	BRAHMA CHARY PONAKALLA	SRYPTPJ2312210007	SAROJANA BATHULA
		NLGNDPJ2312140002	DHARMA TEJA

వేలం తేది: 25-06-2024 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 1-8-588, 3 వ అంతస్తు, వైష్ణవి హీరోహోండా షోరూంపైన,నక్కలగుట్ట,హనుమకొండ .

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ALERPJ2312040002	GEESA VENKATAIAH	ALERPJ2312160009	YELLESH RUDRABOINA
ALERPJ2312040012	RAGHURUPULA MAHENDAR	TRMLGPJ2312180005	USHAIAH PERALA
ALERPJ2312050003	JANGA BIKSHAPATHI	ALERPJ2312200005	SRINU NOMULA
TRMLGPJ2312060001	SANTHOSH KUMAR ALALKUNTLA	TRMLGPJ2312210002	YAKAIAH VALLURI
ALERPJ2312070004	ANGADI ARAVINDH	TRMLGPJ2312210003	DIVYA RANI MADDIBOINA
TRMLGPJ2312080007	KRISHNA THOTAKURI	TRMLGPJ2312260001	SHANKAR VANKUDOTH
ALERPJ2312090003	SATTAIAH NARAMLA	ALERPJ2312260008	YELLESH RUDRABOINA
TRMLGPJ2312110003	VENKATESHWARLU NEERATI	ALERPJ2312300008	SHARATH KUMAR MUDDEPAKA
ALERPJ2312140006	SAMUDRALA SRINIVAS	TRMLGPJ2312300003	KOMURAMALLU YENUGULA
ALERPJ2312160013	JANGA BIKSHAPATHI	ALERPJ2401010002	BIKSHAM DODIKADI

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ టి.పురుషోత్తమ్ ఏరియా హెడ్‌ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.06.2024
స్థలం: మిర్యాలగూడ

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వైభవంగా ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ

శాస్త్రోక్తంగా యాదగిరీశుడికి నిత్యపూజలు

భువనగిరి అర్బన్, జూన్ 14: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి సువర్ణ పుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిగాయి. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన అర్చకులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామికి నిత్యపూజలు, యాగశాలలో చండీ హోమం శైవాగమ పద్ధతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారిని పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు వజ్రవైడూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకస్వాములు ప్రాకార మండపంలోని అద్దాల మండపంలో ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల నడుమ ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. 20వేల మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.42,04,074 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కొండకింద ప్రాంతాన్ని ఈవో పరిశీలించారు. గోదాంలో సరుకుల నాణ్యతను పరిశీలించి ఆ విభాగం అధికారులకు పలుసూచనలు చేశారు. ఆ తర్వాత టోల్‌గేట్, సత్యదేవుని వ్రత మండపం, అన్నదాన సత్రంతో పాటు కొండకింద ఏర్పాటు చేసిన ఇతర విభాగాలను కూడా పరిశీలించారు.



అద్దాల మండపంలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

కొండపైన ఏఈవోల బదిలీలు?

తర్వాత సూపరింటెండెంట్లు?

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో త్వరలో సిబ్బంది బదిలీలు చేపట్టనున్నట్లు ప్రచారం ఊపందుకుంది. సుమారు 13ఏళ్లుగా బదిలీలు కాలేదు. అయితే ఇక్కడే పనిచేస్తూ పదోన్నతిపై ఉన్నతాధికారులుగా మారిన కొందరిలో బదిలీల భయంపట్టుకున్నట్లు సమాచారం. 1991లో వర్కర్లుగా విధుల్లో చేరి ఇప్పుడు ఉన్నతస్థాయిలో కొంతమంది ఉన్నారు. మరికొంత మంది కారుణ్య నియామకం కింద ఎంపికైన వారున్నారు. రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, ఏఈవో, సివిల్, విద్యుత్ విభాగాలకు చెందిన అధికారులను వివిధ హోదాల్లో రాష్ట్రంలోని పలు ఆలయాలకు బదిలీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, రెండు, మూడు రోజుల్లో తొలుత ఏఈవోలు ఆ తర్వాత సూపరింటెండెంట్ల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు స్థానికంగా ప్రచారం సాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011-12 మధ్య కాలంలో భద్రాచలం, బాసర, కొండగట్టు, వేములవాడ దేవాలయాలకు బదిలీలపై వెళ్లగా అప్పటి నుంచి బదిలీలు చేపట్టలేదు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఇప్పటివరకు ఇక్కడి అధికారులు బదిలీలను నిలుపుదల చేశారని ప్రచారం సాగుతోంది. గత నవంబరులో ఎమ్మెల్యే ఎన్నికలు, ఈ ఏడాది మే నెలలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ విధించిన నేపథ్యంలో బదిలీల ప్రక్రియ నిలిచింది. కోడ్ ముగిసిన నేపథ్యంలో బదిలీల ప్రక్రియ ఊపందుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడి అధికారుల జాబితా దేవాదాయ కమిషనర్ దృష్టికి చేరగా అధికారుల్లో ఆందోళన మొదలైందని వినికిడి. అధికారులు మాత్రం తమకు అలాంటి ఆదేశాలు రాలేదని మాట దాటవేస్తున్నారు. ఇదే విషయంలో ఈవోను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 8.00am	లక్ష్మీ క.మం - అల్వాల్ 11.00,2.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00am	విజేత 70 - బోరబండ 8.00am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am	భుజంగ 70 - జీడిమెట్ల 8.00am
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am	శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,9.00
శ్రీరాములు - మూసాపేట 8.00am	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00am	11.00,2.00,6.00,9.00
ఏషియన్ సినీప్లానెట్ - ఆర్.సి.పురం 1.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.00,10.05
ఏషియన్ రాధిక - కాప్రా 1.40pm	లక్ష్మీకళ - మూసాపేట 8.00,11.20,6.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

HIT HIT SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.40am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm	INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am	INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.40pm
PVR ఎస్‌2 నోవ - మల్లాపూర్ 4.20pm	శాలినిశివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30am	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30

PVR ఎస్‌2 70 - వరంగల్	నేషనల్ 70ఎంఎం - కల్వకుర్తి	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీసాయిరాం 70ఎంఎం - ఖమ్మం	భువనేశ్వరి 70ఎంఎం - ఐజా	ముకుంద్ - మహబూబాబాద్
తిరుమల 70ఎంఎం - కరీంనగర్	శ్రీనివాస 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి 70 - బాన్సువాడ
శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి	హరిహర 70 - జమ్మికుంట	కనకదుర్గ 70 - గంగావతి

SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45

శ్రీలక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.30,2.30,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00am

SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662

SUPER HIT నేడే చూడండి
యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్
ఇది పక్కా మీ సినిమా



PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00am

AAVISHKAR MOVIES CREATIONS 7330891221


SUPER HIT నేడే చూడండి



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.45pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.40pm	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.15am	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.45pm

PVR ఎస్‌2 70ఎంఎం ఎ/సి - వరంగల్

SUPER HIT నేడే చూడండి



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm	సినీమార్క్ - ఆర్.సి.పురం 1.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.55pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 1.20pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.00pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 6.30pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.25pm	సినిమాస్ - చందానగర్ 4.50pm
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00am
INOX అశోకామాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
PVR ఎస్‌2 ఎ/సి - వరంగల్	సినీమ్యాక్స్ 70 ఎంఎం - వికారాబాద్

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.55,10.30	ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,5.10,10.30	ఎం.పి మాల్ - కాచిగూడ 4.40,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,4.15,10.15	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.50,8.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.15,3.00,8.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.15,10.20	పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,7.40,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,7.35,10.40	ఏషియన్ సినీమార్క్ - ఆర్.సి.పురం 1.35,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.10,5.20,7.30,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,7.40,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.45,10.50	పివిఆర్ - ముసారాంబాగ్ 11.20,4.00,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20,7.25,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.40,10.15	సినిమాస్ - చందానగర్ 11.10,7.30,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.45,10.50	ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 11.05,4.55,10.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,4.35,7.25,10.20	సినీటౌన్ - మియాపూర్ 10.30,5.00,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.25,10.50	అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.40,7.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,5.00,10.30	షా షహెన్‌షా - చింతల్ 6.30,9.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,4.15,10.50	ఎస్‌2 నోవ - మల్లాపూర్ 11.00,7.40,10.45	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.50,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.30	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30,2.45,6.30,9.35
గలేరియా - పంజాగుట్ట 10.35,4.25,10.50	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.45,4.40,7.45	సుధా - శాలిబండ 11.00,1.35,10.45	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.50,7.20	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.30,10.15	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15,4.15,10.15
		డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45			జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,4.30,7.45,10.45

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.15	వైజయంతి 70 - నాచారం 11.00,6.00	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 2.30,9.45	అలంకార్ 70ఎంఎం ఎ/సి - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 - కాప్రా 11.30,6.30	రాజ్యలక్ష్మి 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00	శ్రీసాయిపూజ 70ఎంఎం ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,6.00
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15	శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00,6.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00
జ్యోతి 70ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	సుష్మ 70ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	సాయిరంగ 70 - మియాపూర్ 2.00,9.00	సూపర్ 70 - బాలాపూర్ 11.15,6.15
		గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,9.15
			సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,6.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
ఎస్‌2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్

మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత 70 - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర

కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్

లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర - హుస్నాబాద్

నిజామాబాద్
దేవి - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
జీవన్‌రెడ్డి - ఆర్మూరు
వెంకటేశ్వర - బాన్సువాడ

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - వనపర్తి
శ్రీరమణ - నాగర్‌కర్నూలు
అశోక 70 - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
శ్రీనివాస - జడ్చర్ల
వెంకటేశ్వర - ఆమనగల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
విష్ణురాం ఎ/సి - కోదాడ

భద్రాద్రి - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
సృజన 70 ఎంఎం - చిట్యాల
రామరాజ్ క.మం. - తిరుమలగిరి

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
జెమిని - మంచిర్యాల

మహానంద - లక్సెట్టిపేట

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
శ్రీనివాస 70 - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
మోహన్ - జహీరాబాద్

రంగారెడ్డి
శ్రీలక్ష్మి - తాండూరు
శైలజ - వికారాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50	ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45	జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.10,1.25,7.35,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45	పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05	ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.20,4.30,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 2.10,10.35	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40	పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,1.45,7.50,11.05	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30	సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
		అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్		సినీటౌన్ - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్

తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.15,6.15	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 2.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సందీప్ 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.30,6.15	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	వైజయంతి 70 ఎ/సి - నాచారం 2.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శివశక్తి 70 - కాప్రా 2.30,9.30	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,6.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	శ్రీరమణ 70 - అంబర్‌పేట 2.00,9.00	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15
				సుదర్శన్ 70 - అల్వాల్ 2.30,9.30

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నలుగురికి ప్రాణదాతగా..



శ్రీనివాస్(ఫైల్)

- ఈ నెల 9న రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్
- అవయవదానం చేసిన కుటుంబసభ్యులు
- రెండురోజుల్లో పుట్టిన రోజు

గుర్రంపోడు, జూన్ 14: బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసి నలుగురికి ప్రాణదాతలుగా నిలవడంతో పాటు కుటుంబసభ్యులు నలుగురికి స్ఫూర్తిగా నిలిచారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామానికి చెందిన ముష్టిపల్లి శ్రీనివాస్(38) 20ఏళ్లగా హైదరాబాద్‌లో ఉంటూ ఓ కేబుల్ నెట్‌వర్క్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. శ్రీనివాస్‌కు భార్య రేణుక, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ నెల 9వ తేదీన పని ముగించుకుని ఇంటికి బయలుదేరిన శ్రీనివాస్ హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ సాయిబాబాగుడి ఎదురుగా రోడ్డుకు అడ్డంగా ఉన్న బారీకేడ్లను ఢీకొని కింద పడి గాయపడ్డాడు. ఈ ఘటనలో తల వెనక మెదడు భాగంలో బలమైన గాయాలుకావడంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శస్త్రచికిత్స చేసినప్పటికీ ఫలితం కనిపించలేదు. బ్రెయిన్‌డెడ్ కావడంతో పరిస్థితిని గుర్తించిన వైద్యులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. అందుకు కుటుంబసభ్యులు అంగీకరించటంతో జీవన్‌దాన్ సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీలు, కళ్లు, లివర్, ఊపిరితిత్తులు సేకరించారు. అవయవదానంతో మరో నలుగురికి శ్రీనివాస్ ప్రాణదాతగా నిలిచేలా నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులను స్థానికులు అభినందించారు. మరో రెండు రోజుల్లో ఈ నెల 16న శ్రీనివాస్ పుట్టిన రోజు ఉండటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. శ్రీనివాస్ సోదరుడు ముష్టిపల్లి రవి గత ఏడాది జూన్ 24న గుండెపోటుతో మృతి చెందాడు. శ్రీనివాస్ పిల్లల చదువుకు ప్రభుత్వం సహకరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్వగ్రామం చేపూరులో శ్రీనివాస్‌కు అంత్యక్రియలు నిర్వహించారు.

కబడ్డీలో నల్లగొండ జట్టుదే విజయం



మొదటి బహుమతి అందుకుంటున్న నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టు

భానుపురి, జూన్ 14 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యుత్ ఉద్యోగుల అంతర్ జిల్లా స్థాయి పోటీలు కొనసాగుతున్నాయి. కబడ్డీ పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు మొదటి బహుమతి సాధించింది. నల్లగొండ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ ఫైనల్స్‌లో నల్లగొండ, మహబూబ్‌నగర్ జట్లు తలపడ్డాయి. మొదటి బహుమతి నల్లగొండ సాధించింది. 7 ఏళ్లగా నల్లగొండ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని స్పోర్ట్స్ అధికారి తెలిపారు. రెండో బహుమతి మహబూబ్‌నగర్ జిల్లా, మూడో బహుమతి వరంగల్ జిల్లా కైవసం చేసుకుందన్నారు. చెస్ పోటీలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ పాల్‌రాజ్, డీఈ శ్రీనివాస్, వెంకటకృష్ణయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ మల్లయ్య బట్టు



కేజీబీవీ పాఠశాలలో పరిసరాలను పరిశీలిస్తున్న మల్లయ్య బట్టు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 14 : ప్రైవేట్‌కు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లయ్య బట్టు కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీచేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. అమ్మ ఆదర్శ కమిటీల పనితీరును తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో డీఈ శివకుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శివరంజని, శ్రావణ్, లింగస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

రక్తదానంచేసి ప్రాణదాతలు కండి

ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా



పలుమార్లు కర్తదానం చేసిన విద్యార్థినిని అభినందిస్తున్న డైరెక్టర్

బీబీనగర్, జూన్ 14 : అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో ట్రాన్స్‌ఫ్యూజర్ మెడిసిన్ బ్లెడ్ బ్యాంకు విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్‌లో వాలంటరీ బ్లెడ్ డోనర్ రిజిస్ట్రేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డైరెక్టర్ భాటియా మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని రక్షించడానికి దాతల ద్వారా సేకరించిన రక్తం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ వర్మ తదితరులున్నారు.

రెండు రోజుల్లో ఆరు పాఠశాల బస్సులు సీజ్



భువనగిరిలో తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్టీఏ అధికారులు

నల్లగొండ, భువనగిరి రూరల్, జూన్ 14: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సులపై ఆర్టీవో అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. రెండు రోజుల్లో ఆరు బస్సులను సీజ్ చేసి, మరో 26 వాహనాలపై కేసులు నమోదు చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గురువారం రెండు బస్సులను సీజ్ చేయగా, శుక్రవారం మరో రెండు స్కూల్ బస్సులు సీజ్ చేశారు. ఐదు బస్సులు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో కేసులు నమోదు చేసి జరిమానా వేశారు. ఫిట్‌నెస్ లేకుండా స్కూల్ బస్సులను రోడ్డుపై తిప్పితే కఠినచర్యలు తీసుకుంటామని నల్లగొండ ఆర్టీవో లావణ్య స్పష్టం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో రెండు రోజులుగా స్పెషల్ డ్రైవ్ కింద తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 21 వాహనాలను, రెండు స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు యాదాద్రి జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పెద్దవూర, జూన్ 14: విద్యుదాఘాతంతో ఆవు మృతిచెందిన సంఘటన మండలంలోని సూరారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు కంచర్ల వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు వెంకట్‌రెడ్డి తనకున్న ఆవును మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లగా మేత మేస్తుండగా విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని, విద్యుత్ అధికారులు తనకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

బాధితులకు బాసటగా..

- ఉమ్మడి జిల్లాలోని కేంద్ర ఆసుపత్రులలో వయోవృద్ధుల ఫిజియోథెరపీ సేవాకేంద్రాలు

బాధితులకు తప్పుతున్న ఆర్థిక భారం.



భువనగిరి జిల్లా ఆసుపత్రిలో 40 రోజులుగా ఇన్‌పేషెంట్‌గా ఉన్న రాంచంద్రంకు బెడ్ వద్దే సేవలు అందిస్తున్న ఫిజియోథెరపిస్టు

భువనగిరి టౌన్, జూన్ 14 : జాతీయ ఆరోగ్య పథకం (ఎన్‌హెచ్ఎం)లో భాగంగా జిల్లా ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన వయోవృద్ధుల ఫిజియోథెరపీ సేవా కేంద్రాలు వృద్ధులకు వరప్రదాయినిగా మారాయి. పక్షవాతం, ఆర్థోపెడిక్, రోడ్డు ప్రమాదాల బాధితల చికిత్సల చివరి దశలో, వృద్ధాప్యంలో వచ్చే మోకాళ్ల నొప్పులు తదితర శారీరక ఇబ్బందులకు ఫిజియోథెరపీ అత్యంత కీలకం. ఫిజియోథెరపీతోనే సంబంధిత బాధితుల శారీరక సమస్యలు తీరుతాయి. అయితే కొద్దికాలం కిందట వరకు ఫిజియోథెరపీ సేవలు ప్రైవేట్‌లోనే లభ్యమయ్యేవి. దీంతో తప్పని పరిస్థితుల్లో బాధితులు ప్రైవేటు ఫిజియోథెరపీ సెంటర్లను ఆశ్రయించి వేలాది రూపాయలు వెచ్చించేవారు. ఆర్థిక స్థోమత లేనివారు సొంత ప్రయోగాలతోనే సరిపుచ్చుకునేవారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్ఎంలో భాగంగా ఏడాదిన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని మూడు జిల్లా ఆసుపత్రుల్లో ఫిజియోథెరపీ సెంటర్లను ఏర్పాటుచేసింది. అవుట్ పేషంట్, ఇన్‌పేషంట్లకు ఆయా సెంటర్లలో సేవలు అందిస్తున్నారు. ప్రతీ కేంద్రంలో రోజు వారిగా సుమారు 20మందికి పైగా అనగా ఉమ్మడి జిల్లాలో రోజుకు 60 మందికి ఫిజియోథెరపీ సేవలు అందుతున్నాయి. దీంతో బాధితులకు ఆరోగ్యం సమకూరడంతో పాటు ఆర్థికభారం తప్పుతోంది. ఈ కేంద్రాల్లో వృద్ధులతో పాటు అత్యవసరమైన ఇతరులకు కూడా సేవలు అందిస్తున్నారు.

బాధితలకు తప్పిన తిప్పలు

భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్లతో బాధితులకు ప్రైవేటు తిప్పలు తప్పాయి. మారుమూల ప్రాంతాలనుంచి పలువురు రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు. ఓపీ విభాగంలో పేరు నమోదు చేసుకున్న వారికి సమస్య తీవ్రత ఆధారంగా వైద్యుల సలహాపై ఈ సేవలను సిబ్బంది అందిస్తున్నారు. నడవలేని పరిస్థితుల్లో రోజువారిగా రాలేని బాధితులను జిల్లా ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌గా చేర్చుకొని బెడ్ వద్దే ఫిజియోథెరపి సేవలు అందిస్తున్నారు. ప్రైవేటు ఫిజియోథెరపీ కేంద్రాలలో వారం ప్యాకేజీకి రూ.3వేల వరకు వసూలు చేస్తుండగా ఇంటివద్దే ఫిజియోథెరపీ నిర్వహిస్తే రోజుకు రూ.300 నుంచి రూ.700 వరకు చెల్లించుకోవాల్సి వస్తోంది. పైగా ప్రైవేటు ఫిజియోథెరపీ సేవలు కేవలం పట్టణాల్లోనే లభిస్తుండటంతో గ్రామాల్లో బాధితులు ప్రైవేటు సెంటర్లకు రోజూ రాలేక, పట్టణాల్లో ఉండలేక నానా అగచాట్లకు గురయ్యేవారు. కాని జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్లతో వృద్ధులతో పాటు పేదలకు, గ్రామీణులకు తిప్పలుతప్పాయి.

యాదాద్రి జిల్లాలో పలుచోట్ల

ఆర్థోపెడిక్ వైద్యుడి పోస్టు మంజూరు ఉన్నా ఫిజియోథెరపీ ల్యాబ్‌లు లేని పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని ఏరియా ఆసుపత్రుల్లో నెలకొంది. రామన్నపేట ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ ఫిజియోథెరపీ సెంటర్‌ను, ఫిజియోథెరపిస్టు పోస్టును కొద్దికాలం కిందట మంజూరు చేసింది. కానీ పోస్టు ఇటీవల భర్తీ కాగా ఫిజియోథెరపీ కేంద్రానికి అవసరమైన పరికరాలను సమకూర్చకపోవడంతో సేవలు అందని ద్రాక్షలా మారాయి. చౌటుప్పల్‌లోని పాలియేటివ్ కేర్ సెంటర్ ద్వారా క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక జబ్బులతో జీవిత చివరిదశలో ఉన్న బాధితులకు ఐపీ, ఓపీ కేటగిరీల్లో ఫిజియోథెరపీ సేవలు అందిస్తుండటం విశేషం.

పరిమిత సేవలే...

ఫిజియోథెరపీ సెంటర్లలో పరిమిత సేవలు మాత్రమే అందుతున్నాయి. దీంతో మెరుగైన సేవలకోసం ఇప్పటికి ప్రైవేటు సెంటర్లను ఆశ్రయించాల్సిన వస్తోంది. మరిన్ని పరికరాలు, వసతులు సమకూర్చి రెగ్యులర్ ఫిజియోథెరపిస్టులను, సహాయకులను నియమిస్తే మరిన్ని నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయి. అలాగే ప్రతీ కేంద్రంలో ఒక మహిళా సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఏరియా ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సెంటర్లను ఏర్పాటు చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఫిజియోథెరపీ ఇలా

ఉమ్మడి జిల్లాలోని మూడు జిల్లా ఆసుపత్రులలోని ఫిజియోథెరపీ కేంద్రాల్లో మే నెలలో 1,408 మంది సేవలు పొందారు. వీరిలో 98 మంది ఇన్‌పేషంట్లు కాగా, 1,240 మంది అవుట్ పేషంట్లు ఉన్నారు. అయితే చాలామందికి జిల్లా ఆసుపత్రుల్లో ఫిజియోథెరపీ సెంటర్లు ఉన్నట్లు తెలియదు. అయినప్పటికీ రోజువారీగా బాధితుల సంఖ్య పెరుగుతున్నదని ఫిజియోథెరపిస్టులు పేర్కొంటున్నారు.

40 రోజులుగా భువనగిరి జిల్లా ఆసుపత్రిలోనే

వలిగొండ మండలం మొగిలిపాకకు చెందిన 55 సంవత్సరాల రైతు ఇక్కుర్తి రామచంద్రం భువనగిరి ఏరియా ఆసుపత్రిల్లో ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నాడు. మూడు నెలల కిందట బావి వద్ద జారిపడ్డాడు. బీబీనగర్ ఎయిమ్స్, హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్సల అనంతరం ఫిజియోథెరపీ సేవలను సూచించారు. రూ.30 వేలు ఖర్చు చేసిన బయట సేవలు పొందినా ఫలితం లేకపోవడంతో రాంచంద్రం 40 రోజుల క్రితం భువనగిరి ఆసుపత్రికి వెళ్లాడు. అప్పటి నుంచి భార్య భారతమ్మతో సహా ఇరువురు జిల్లా ఆసుపత్రిలోనే ఉంటుండగా రోజువారీగా బెడ్ వద్దే ఫిజియోథెరపీ సేవలు అందిస్తుండటంతో నడుము, కాళ్లలో కదలిక ప్రారంభమైంది. మరో నెల రోజుల పాటు ఇన్‌పేషెంట్‌గానే ఉండనున్న అతను త్వరలోనే నడువగలుగుతాడని ఆర్థోపెడిక్ వైద్యులు, ఫిజియోథెరపిస్టు పేర్కొంటున్నారు.

మెరుగైన సేవలు అందిస్తున్నాం



ఫిజియోథెరపీ సేవల కోసం బాధితులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. ఇక్కడ చికిత్సలు పొందాక పలువురి ఆరోగ్యం కుదుటపడింది. ఐపీ రోగులకు బెడ్‌వద్దే సేవలు అందిస్తాం. రోజువారీగా 20 మందికి పైగా వస్తున్నారు. వీరిలో అధికులు గ్రామీణులే. ఈ కేంద్రాన్ని ఆధునీకరిస్తే మరిన్ని నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

- డాక్టర్ షాహిద్‌అలీ, భువనగిరి జిల్లా ఆసుపత్రి ఫిజియోథెరపిస్టు.

మా భూములు లాక్కుంటే ఆత్మహత్యే శరణ్యం

- త్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి
- చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

చౌటుప్పల్ టౌన్, జూన్ 14: తమ భూములు లాక్కుంటే ఆత్మహత్యే శరణ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సుమారు 50మంది రైతులు ధర్నా నిర్వహించారు. వారసత్వ భూముల రక్షణకు రీజనల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్చాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిపుల్‌ఆర్‌కు తమ వ్యవసాయ భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. త్రిపుల్‌ఆర్‌కు తమ భూములు ఇవ్వబోమని, బలవంతంగా తీసుకుంటే ఆత్మహత్యే శరణ్యమన్నారు. తమగ్రామాల్లో సుమారు 100ఎకరాల భూమి త్రిపుల్‌ఆర్ కింద ఉందని, ఈ భూములు లాక్కుంటే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి, రైతులు, రైతు సంఘాల నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, తూర్పుగూడెం, మందోళ్ల గూడెం, సింగరాయ చెరువు, లింగారెడ్డిగూడెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గొడుగు అడ్డుపెట్టి.. డిక్కీ తాళం తెరిచి

- దినసరి కూలీ బైక్ నుంచి రూ.80వేలు అపహరణ



చోరీ జరిగిన ప్రకాశంబజార్‌లో గుమిగూడిన ప్రజలు, బాధిత కుటుంబసభ్యులు(వృత్తంలో)

నల్లగొండ క్రైం, జూన్ 14: నల్లగొండ జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రకాశంబజార్‌లో శుక్రవారం మిట్టమధ్యాహ్నం చోరీ జరిగింది. సీసీ కెమెరాలో కనిపించకుండా, ఎవరూ గమనించకుండా గొడుగు అడ్డుపెట్టిన నిందితులు బైక్ డిక్కీలో ఉంచిన రూ.80వేల నగదును దొంగిలించారు. ఈ ఘటనకు సంబంధించి వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ మండలం పెద్దసూరారం గ్రామానికి చెందిన రోజూవారీ కూలీ గుండె వెంకన్న, అతడి భార్య, కుమార్తెతో కలిసి ద్విచక్ర వాహనంపై శుక్రవారం నల్లగొండ పట్టణానికి వచ్చాడు. వారితో కలిసి ప్రకాశంబజార్‌లోని సెంట్రల్ బ్యాంక్‌లో తన ఖాతా నుంచి రూ.80వేల నగదును డ్రా చేశాడు. తన వద్ద ఉన్న సంచిలో ఆ నగదును పెట్టి బైక్ డిక్కీలో భద్రపరిచి, ఆ పక్కన ఉన్న దుకాణంలో కుమార్తెకు బ్యాగు కొనేందుకు వెళ్లారు. 10నిమిషాల అనంతరం వచ్చి చూడగా, డిక్కీ తెరిచి ఉండటంతో గమనించిన వెంకన్న కుమార్తె డయల్-100కు ఫోన్ చేసి సమాచారం అందించింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న నల్లగొండ వన్‌టౌన్ పోలీసులు దొంగల ఆచూకీ కోసం సమీపంలో ఉన్న దుకాణాల సీసీ ఫుటేజీని పరిశీలించారు. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు గొడుగుతో వెంకన్న ద్విచక్ర వాహనం వద్దకు వచ్చి సీసీ టీవీ కెమెరాకు కనిపించకుండా, డిక్కీలోని రూ.80వేల నగదును అపహరించుకువెళ్లినట్లు గుర్తించారు. కాయకష్టం చేసి సంపాదించుకున్న నగదు బ్యాంకు నుంచి తెచ్చిన కొద్ది నిమిషాల్లోనే చోరీకి గురికావడంతో బాధితులు బోరున విలపించారు. దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శంకర్ తెలిపారు.

తనిఖీల తర్వాతే వాహనాలకు అనుమతి



రామాపురం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కోదాడ రూరల్, జూన్ 14 : బక్రీద్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్దఎత్తున ఆవులను తరలించే అవకాశం ఉండటంతో ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసిన తర్వాతే రాష్ట్రంలోకి అనుమతిస్తున్నామని సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రాష్ట్ర సరిహద్దుగా ఉన్న రామాపురం వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఏపీ నుంచి వచ్చే ప్రతీ వాహనాన్ని సిబ్బందితో తనిఖీ చేయించారు. ఈ నెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా పెద్దఎత్తున ఆవులను తరలిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టామన్నారు. తనిఖీల్లో ఏపీ రాష్ట్రం నుంచి గేదెలను తరలిస్తున్న రెండు వాహనాలను వెనక్కి పంపినట్లు ఎస్ఐ తెలిపారు. సరిహద్దు చెక్‌పోస్టు వద్ద రెండు రోజుల పాటు పెద్దఎత్తున తనిఖీలు నిర్వహిస్తామన్నారు. గేదెలు, ఆవులను ఏపీ రాష్ట్రం నుంచి వాహనాల్లో తీసుకువచ్చే వారు అందుకు సంబంధించిన ఆధారాలు చూపిస్తేనే రాష్ట్రంలోకి అనుమతిస్తామని ఎస్ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

పాలకవీడు, జూన్ 14 : అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సూర్యాపేట జిల్లా పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. గురువారం రాత్రి జాన్‌పహాడ్ వద్ద గస్తీ కాస్తుండగా మఠంపల్లి మండలం నుంచి జాన్‌పహాడ్ మీదుగా దామరచర్ల వైపు వెళ్తున్న వాహనాన్ని జాన్‌పహాడ్ వద్ద తనిఖీ చేశామన్నారు. వాహనంలో 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం డ్రైవర్, రేషన్ బియ్యం వ్యాపారి అబ్దుల్లాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

2.10 క్వింటాళ్ల నల్లబెల్లం

పాలకవీడు మండలంలోని శూన్యపహాడ్ పరిధిలో ఆటోలో తరలిస్తున్న 210 కిలోల నల్లబెల్లంను పట్టుకున్నట్లు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆడావత్ బాలు ఆటోలో నల్లబెల్లం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. బాలుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



నాగేశ్వరరావు

మేళ్లచెర్వు, జూన్ 14 : వ్యక్తి అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. దొండపాడు గ్రామానికి చెందిన దొంగల నాగేశ్వరరావు ఈ నెల 4వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అతడి కుమారుడు నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నాగేశ్వరరావు ఆచూకీ తెలిసిన వాళ్లు స్థానిక పోలీస్‌స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



లక్ష్మీనారాయణ (ఫైల్)

అడవిదేవులపల్లి, జూన్ 14 : నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి గ్రామ శివారులో శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ ఎండీ జిలాని తెలిపిన వివరాల ప్రకారం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మీనారాయణ(30) అదే గ్రామానికి చెందిన తుమ్మల ఏడుకొండలు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ట్రాక్టర్‌పై కిరాయినిమిత్తం త్రిపురారం గ్రామానికి వెళ్లి తిరిగి ఉదయం ఐదు గంటల సమయంలో ముదిమాణిక్యం గ్రామానికి వస్తున్నాడు. అడవిదేవులపల్లి గ్రామశివారులోకి రాగానే రోడ్డు పక్కన ఉన్న రాయి పైకి ట్రాక్టర్ ఎక్కడంతో అదుపు తప్పి ట్రాక్టర్, ట్రాలీ బోల్తా పడింది. దీంతో లక్ష్మీనారాయణ ట్రాక్టర్‌పై నుంచి కింద పడగా టైర్ అతడిపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీనారాయణ తల్లి సౌడమ్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. కాగా మృతుడు లక్ష్మీనారాయణ అవివాహితుడు.

పెద్దనాన్నను కాపాడబోయి..

విద్యుదాఘాతంతో యువకుడు



అభివర్మ (ఫైల్)

తిప్పర్తి, జూన్ 14 : విద్యుదాఘాతానికి గురైన పెద్దనాన్నను కాపాడబోయి యువకుడు మృతి చెందాడు. ఈ హృదయ విదారకర సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల పరిధి రాజుపేటలో శుక్రవారం జరిగింది. ఎస్ రాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజుపేట గ్రామానికి చెందిన లోకాని మట్టయ్య, లక్ష్మి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె ఎంబీబీఎస్ చదువుతుండగా, కుమారుడు అభివర్మ(20) బెంగుళూరులో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం సెలవులు ఉండటంతో ఇంటి దగ్గరే ఉన్న యువకుడు తండ్రి, పెదన్నాన్న లోకాని రామనాథంలతో కలిసి పొలానికి నీరు పెట్టడం కోసం గ్రామశివారులోని చెరువు వద్దకు వెళ్లారు. మోటార్‌ను చెరువు నీటిలో బిగిస్తున్న క్రమంలో నీటిలో తేలిన విద్యుత్ తీగ రామనాథంకు తగిలి కిందపడిపోతుండగా అభివర్మ ఆయన్ను పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఇద్దరు విద్యుదాఘాతానికి గురై నీటిలో పడిపోయారు. అక్కడే ఉన్న అభివర్మ తండ్రి మట్టయ్య మోటార్ ఫీజ్‌లు తీసి వారిని నీటి నుంచి బయటకు తీయగా కుమారుడు అభివర్మ అప్పటికే మృతి చెందాడు. అన్న రామనాథం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో నల్లగొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యువకుడి మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. చికిత్స పొందుతున్న రామనాథం పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఉన్నట్లు సమాచారం. మట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డీ రాజు తెలిపారు. యువకుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికందిన కుమారుడు కళ్లముందే మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

బైక్ పైనుంచి పడి వ్యక్తి ...

మిర్యాలగూడ రూరల్, జూన్ 14 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెంలో బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన జింకల సైదులు(45) ఆయన కుమార్తె చెన్నబోయిన పూజిత మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడంతో సైదులు చూడడగానికి వచ్చి తిరిగి ప్రయాణమయ్యాడు. బొత్తలపాలెం గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో సాయంత్రం కొత్తగూడెం గ్రామశివారులోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్ సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో సైదులు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి సైదులు భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంతర్రాష్ట్ర సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

చౌటుప్పల్ రూరల్, జూన్ 14 : సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన గొర్ల శివ, ఒడిసాకు చెందిన మేకల కిరాంటి, హైదరాబాద్‌కు చెందిన అంబటి శివ, అమ్మోని గణేష్ స్నేహితులు. గొర్ల శివ ఏపీలోని నెల్లూరు, గూడూరు ప్రాంతాల్లో ఆటో నడిపేవాడు. జల్సాల కోసం సెల్‌ఫోన్లు చోరీ చేసేవాడు. అంబటి శివ, గణేష్, కిరాంటిలు కూడా నెల్లూరు, గూడూరు ప్రాంతాల్లో దొంగతనలు చేసేవారు. దొంగతనాలు చేసే వీరు స్నేహితులుగా మారారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చారు. కారులో తిరుగుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు దొంగతనం చేస్తున్నారు. ఈ నెల 2న చౌటుప్పల్ బస్టాండ్‌లో ప్రయాణికుడి సెల్‌ఫోన్‌ను చోరీచేశారు. కాల్‌డేటా ఆధారంగా శుక్రవారం ధర్మోజిగూడెం శివారులో సెల్‌ఫోన్ వీరిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. వీరి ఉంచి 28 సెల్‌ఫోన్లు, రూ.10,500 నగదు, షిఫ్ట్‌కారును స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ.8 లక్షలు ఉంటుందన్నారు.

ఉప్పలమ్మ గుడి గోపుర పైభాగం ధ్వంసం

భువనగిరి టౌన్, జూన్ 14 : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఉప్పలమ్మ గుడి పైభాగాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గుడి పైన ఉండే నాగుపాము తదితర విగ్రహాలు విరిగిపడ్డాయి. శుక్రవారం తెల్లవారుజామున పూజలు చేయడానికి వెళ్లిన భక్తులు గోపురం పైభాగం ధ్వంసమై ఉండటాన్ని గమనించి భక్తులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో పెద్దసంఖ్యలో భక్తులు, బీజేపీ, హిందూ సంఘాల నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. 60 ఏళ్ల నుంచి పూజలు అందుకుంటున్న ఉప్పలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేస్తున్న వారిని శిక్షించాలని మునిసిపల్ వైస్‌చైర్మన్ మాయ దశరథ అన్నారు. అరగంట అనంతరం దుండగులను శిక్షిస్తామని పోలీసుల హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వీహెచ్‌పీ పట్టణాధ్యక్షుడు కేమోజు మల్లికార్జునాచారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ కే సురేష్‌కుమార్ తెలిపారు. ఆలయ పరిసరాల్లో పోలీసులు పికెటింగ్ ఏర్పాటుచేశారు. నాయకులు చందా మహేందర్‌గుప్తా, రత్నాపురం బలరాం, సర్వి శ్రీనివాస్‌గౌడ్, రత్నాపురం శ్రీశైలం, సాల్వేరు వేణు పాల్గొన్నారు.

నిలిపిన లారీల్లోంచి డీజిల్ చోరీ

కొండమల్లేపల్లి, జూన్ 14: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 650 లీటర్ల డీజిల్ చోరీ జరిగింది. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి నుంచి గుంటూరుకు రెండు లారీల్లో పత్తి గింజల సరుకును తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో కొండమల్లేపల్లిలోని దేవరకొండ రోడ్డులోని చర్చి ఎదురుగా గురువారం రాత్రి లారీలను నిలిపి డ్రైవర్లు నిద్రపోయారు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు రెండులారీల్లోని దాదాపు 650 లీటర్ల డీజిల్‌ను చోరీ చేశారు. ఉదయం లారీలను ఆన్ చేసే ప్రయత్నం చేయగా ఎంతకు కాకపోవడంతో ట్యాంక్‌ను పరిశీలించి, చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజీలను పరిశీలించి, విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భారీ వర్షం

అర్వపల్లి, మద్దిరాల, కోదాడ, సూర్యాపేట టౌన్, జూన్ 14: జిల్లాలో శుక్రవారం ఒక్కసారిగా వాతావరణ ం మేఘావృత్తమై పలు మండలాల్లో వర్షం కురిసింది. ఉదయం పెద్దగా ఎండ తీవ్రత లేనప్పటికీ ఉక్క పోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిర య్యారు. సాయంత్రం వేళ వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకు న్నారు. జిరెడ్డిగూడెం మండలంలోని పర్సాయపల్లి, అర్వపల్లి, బొల్లంపల్లి, కాసర్లపాడు, రామన్నగూడెం గ్రామాలల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో సూర్యాపేట-జనగాం రహదా



అర్వపల్లిలో జాతీయ రహదారిపై ఆగిన వర్షపు నీరు

రిపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పత్తి విత్తనాలు విత్తేటందుకు ఈ వర్షం సరిపోతుం దని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోదాడలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. సుమారు 20 నిమిషాల పాటు వర్షం పడటంతో పట్టణ వాసులతో పాటు రైతులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో అత్యదికంగా హుజూర్‌నగర్‌లో 31.4మిల్లీమీటర్లు, అత్యల్పంగా నేరేడుచర్లలో 0.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో 10.3 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది.

ఏడాదిగా నిలిచిన అభివృద్ధి పనులు

▸▸ బిల్లులు రాక పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు ▸▸ ఇబ్బంది పడుతున్న స్థానికులు



పిల్లర్లకే పరిమితమైన ఆడిటోరియం

తిరుమలగిరి మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు మూడడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కు చందంగా మారాయి. తిరుమలగిరి ము నిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ముందు వరుసలో నిలుపుతామన్న పాలకుల హామీలు అమలుకు నోచుకోవడం లేదు. ప్రా రంభించిన అభివృద్ధి పనులు నిధుల కొరతతో ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు.

\- తిరుమలగిరి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అప్పటి మునిసిపల్ శాఖా మంత్రి కేటీఆర్ తిరుమలగిరిలో రూ.20కోట్లతో అభివృద్ధి పనులకు గత ఏడాది జూన్ 29వ తేదీన శం కుస్థాపన చేశారు. వీటిలో నూతన మునిసిపల్ భవ నం నిర్మాణానికి రూ.5కోట్లు, ఆడిటోరియానికి రూ.3కో ట్లు, డంపింగ్ యార్డుకు రూ.3కోట్లు, వైకుంఠధామానికి రూ.కోటి, సీసీ రోడ్లు, డ్రైనేజీలకు రూ.3కోట్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రూ.3కోట్లు, మూడు కమ్యూనిటీ హాల్స్‌కు రూ.75లక్షలు, రెండు ముఖ ద్వారపు ఆర్చీలకు రూ.25లక్షలు, వర్షపు నీరు సాఫీగా వెళ్ల డానికి నాలాకు రూ.కో టి, నందాపురం కల్వర్టుకు రూ.50 లక్షలు, సెంట్రల్ లైటింగ్‌కు రూ.50లక్షలు కేటాయించారు. శంకుస్థాపన చేసి ఏడాదైనా ఎక్కడా పనులు పూర్తికాలేదు. మునిసిపల్ భవనం, రెండో అంతస్తు స్లాబ్ వరకే పనులు జరిగాయి, పిల్లర్ల వరకే ఆడిటోరియం పరిమితమైంది. ముఖద్వారపు ఆర్చీల పనులను ఇంకా ప్రారంభించలేదు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు సగం వరకే పూర్తయ్యాయి. రూ.3కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులకు టెండర్లు పూర్తికాలేదు. డంపింగ్ యార్డు, వైకుంఠధామం పనులు కొనసాగుతున్నాయి. వర్షపు నీరు సాఫీగా వెళ్లడానికి నిర్మించిన నాలా పనులు నత్త నడకన సాగుతున్నందున వార్డులోకి రాకపోకలకు ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకానందున పనులను కాంట్రాక్టర్లు మధ్యలోనే నిలిపివేశారు. ప్రభుత్వం స్పందించి బిల్లులు విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

తిరుమలగిరిలో నిలిచిపోయిన మునిసిపల్ బిల్డింగ్ పనులు



బిల్లులు రాని మాట వాస్తవమే



తిరుమలగిరిలో చేపట్టిన పనులకు బిల్లులు రాని మాట వాస్తవమే. కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసిన విషయం మా దృష్టికి వచ్చింది. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

\- రామదుర్గారెడ్డి, కమిషనర్, తిరుమలగిరి

సెంట్రల్ లైటింగ్ పనిచేస్తుండగానే రూ.50లక్షలు కేటాయింపు

జనగామ- సూర్యాపేట జాతీయ రహదారిలో భాగంగా తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలో జాతీయ రహదారి అధికారులు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైటింగ్ పనిచేస్తున్నా మునిసిపల్ అధికారులు రూ.50లక్షలు కేటాయించారు. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనిచేస్తున్నా అదనంగా రూ.50లక్షలు ఎందుకు కేటాయించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అప్పటి అధికారులు ఏఏ పనులకు కేటాయించారో తమకు తెలియదని, ప్రస్తుత మునిసిపల్ అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 14: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోపూజ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని అభిషేకించి కుంకుమ పూజ, సహస్రనామార్చన, భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హరీష్, గోపాలం, గురవయ్య, వాసురెడ్డి, సైదులు, యలమంచమ్మ, అనసూయమ్మ, గోవిందరెడ్డి, కిరణ్, రమేష్, సాయిచరణ్, రమాదేవి, నరేష్, దేవేంద్ర, నర్సింహారావు, వెంకన్న, లింగయ్య భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో గోదాదేవి



గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

గుడిబండ సాయి దేవాలయంలో నేడు అన్నదానం

కోదాడ రూరల్, జూన్ 14: మండలంలోని గుడిబండ గ్రామంలో శ్రీషిరిడి సాయిబాబా దేవాలయం 27వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు ఇర్ల నరోత్తమ్‌రెడ్డి తెలిపారు. గుడిబండ గ్రామానికి చెందిన ఇర్ల వీరారెడ్డి సహకారంతో అస్ట్రేలియాలో స్థిరపడిన చింతపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రతి ఏడాది ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేస్తున్నారన్నారు. రెండు వేల మందికి పైగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని, అందరూ హాజరుకావాలని కోరారు.



వైభవంగా కోనాయిగూడెంలో పూజలు

గరిడేపల్లి, జూన్ 14: మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో శ్రీకనకదుర్గ, అంకాలమ్మ, పోతురాజు దేవతలతో పాటు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి శ్రీసూక్తంతో అభిషేకాలు, సహస్రనామార్చన, విశేష పుష్పాలంకరణ, నీరాజన మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామికి సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పూజారి శ్రీరామయ్యశర్మ పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్ యాజమాన్యానికి నోటీసు

మేళ్లచెర్వు, జూన్ 14: చింతలపాలెం మండలంలో అంజని సిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే సీత పబ్లిక్ స్కూల్‌కు ఎంఈఓ సైదానాయక్ శుక్రవారం నోటీసు ఇచ్చారు. స్కూల్‌కు గ్రామపంచాయతీ అనుమతి లేదని గ్రామస్థుల ఫిర్యాదుతో నోటీసులు జారీ చేశారు. స్కూల్ అనుమతులపై ఈ నెల 18వ తేదీన డీఈవో, ఎంపీడీవో సమగ్ర విచారణకు చేస్తారని, స్కూల్ యాజమాన్యం సిద్ధంగా ఉండాలని నోటీసులో పేర్కొన్నారు.

శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, జూన్ 14: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలతో పాటు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈ నెల 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐలూ జిల్లా బాధ్యులు వెజెల్ల రంగారావు, ఉయ్యాల నర్సయ్యల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులను ఐలూ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు బికాస్ రంజన్ భట్టాచార్య ప్రారంభిస్తారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే న్యాయవాదులు డెలిగేషన్ ఫీజు కింద రూ.200చెల్లిస్తే వసతి, భోజన సౌకర్యాలు నిర్వాహకులు కల్పిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

'ఉపాధి' పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

నేరేడుచర్ల, జూన్ 14: 'ఉపాధి' పథకాన్ని నిర్వీర్యం చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రావుల సత్యం, కత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం

నడిగూడెం, జూన్ 14: పండ్ల తోటలను సాగు చేసే రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని జిల్లా ఉద్యానవన అధికారి తీగల నాగయ్య తెలిపారు. నడిగూడెం మండలంలోని సరిపురం గ్రామంలో రైతు వి.శేషుకుమార్ చేపట్టిన సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి రైతును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 45వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగులో ఉన్నాయని, ప్రధానంగా మామిడితో పాటు నిమ్మ, జామ్మ, సపోట, ఉసిరి, ఇతర పంటలు ఉన్నాయన్నారు. నాలుగు వేల ఎకరాల్లో ఆయిల్‌పాం తోటలు సాగులో ఉండగా 3600ఎకరాల్లో లేత, 400ఎకరాల్లో ముదురు తోటలు ఉన్నాయన్నారు. రూ.200లు ఉన్న ఆయిల్‌పాం మొక్కలను రాయితీపై రూ.20కే అందిస్తున్నామన్నారు. ఏడాదికి రూ.4200లు ఎకరాకు రాయితీగా అందించి రూ.2100 అంతర్ సాగు చేపట్టేలా నాలుగేళ్ల వరకు సబ్సిడీ అందిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం రాయితీపై డ్రిప్, బీసీలకు 90శాతం, ఇతర రైతులకు 80శాతం రాయితీతో అందిస్తున్నామన్నారు. సమావేశంలో సూర్యాపేట డివిజన్ అధికారి జగన్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నేతలపై కక్ష సాధింపు సరికాదు

సూర్యాపేట టౌన్, జూన్ 14: బీఆర్‌ఎస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలు సరికాదని సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు చౌరస్తాలో టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో కూల్చిన జాజు హోటల్ ముందు భాగాన్నిబీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నిబంధనలకు లోబడి జాజు హోటల్‌ను నిర్మించారని, అధికారులు కావాలనే టాస్క్‌ఫోర్స్‌తో కలిసి రాత్రికిరాత్రే కూల్చడం దారుణమన్నారు. బఫర్ జోన్‌లో నిర్మించారని అధికారులు చెబుతున్నా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండ కుల్చారన్నారు.ఇప్పటికే ఈ స్థలంపై కోర్టు నుంచి అనుమతులు తీసుకువచ్చారన్నారు. అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్‌కుమార్, జడ్పీటీసీ జీడి భిక్షం, వల్దాస్ జానీ, శేఖర్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



నేరేడుచర్లలో అక్షరాభ్యాసం చేయిస్తున్న కౌన్సిలర్ సరిత

నేరేడుచర్ల, మఠంపల్లి, తిరుమలగిరి రూరల్, నాగారం, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను తల్లిదండ్రులు చేర్పించాలని పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనసూర్య, వహీదా పాల్గొన్నారు.

●ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని మఠంపల్లి తహసీల్దార్ ఎల్.మంగారాథోడ్ అన్నారు. విద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెదవీడు జడ్పీహెచ్‌ఎస్‌లో పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంను ఎంఈవో ఛత్రునాయక్, ఎంపీడీవో జానకిరాములు ఆధ్వర్యంలో ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం సౌజన్య, నోడల్ అధికారి వేణుగోపాల్, హెచ్‌ఎం శేషిరెడ్డి, హెచ్‌ఎం దుర్గాప్రసాద్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని తొండ ఎంపీపీఎస్ హెచ్‌ఎం సైదులు కోరారు. బడిబాటలో కార్యక్రమంలో మాట్లాడారు.

● ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంపై ఆసక్తి కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని ప్రొఫెసర్ వెంకటరాజయ్య అన్నారు. ఫణిగిరి జిల్లా పరిషత్తు హైస్కూల్, పసునురు మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు ఇంగ్లీషు వ్యాకరణ పుస్తకాలను బోధి సత్వ ఫౌండేషన్ చైర్మన్ పులిగిల్ల వీరమల్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, ప్రిన్సిపాల్ కె.రమేష్, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణ. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటఅర్బన్, హుజూర్‌నగర్, తిరుమలగిరి, జూన్ 14: ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను, హాస్టళ్లను తెరిచి మౌలిక వసతులు కల్పించాలన్నారు. అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జె.సాయికుమార్, ఎస్.నవీన్, ఉదయ్, విష్ణువేణు, ప్రశాంత్ శివ పాల్గొన్నారు.

● ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను వెంటనే తనిఖీ చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి హరీష్ కోరారు. ఈ మేరకు హుజూర్‌నగర్‌లో డివిజనల్ రవాణ అధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పాఠశాలల యాజమాన్యాలు బస్సులను ఫిట్‌నెస్ లేకుండా నడిపిస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులను తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో రాజు, శ్రీనివాస్, వెంకట్, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

● విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు. ఈ మేరకు హుజూర్‌నగర్‌లోని ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉదయ్, ప్రవీణ్, నాగబాబు పాల్గొన్నారు.

● ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను, పాఠ్యపుస్తకాల విక్రయాలను అరికట్టాలని ఐఎన్‌టీయూసీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు పానుగంటి గణేష్ కోరారు. ఈ మేరకు తిరుమలగిరి ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈవో శాంతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపాల్‌దాస్ రాజు, పరమేష్, కొమ్ము ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో మాట్లాడుతున్న ఆవుల నాగరాజు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మఠంపల్లి, జూన్ 14: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల ఏవో బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మఠంపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు దుకాణాల్లో బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పత్తి, వరి, కంది, పెసర విత్తనాలను పొరుగు రాష్ట్రాలకు వెళ్లి కొనుగోలు చేయొద్దన్నారు. స్థానిక దుకాణాల్లో ఉన్న విత్తనాలను పరీక్షల నిమిత్తం ల్యాబోరేటరీకి పంపామన్నారు. విత్తనాల నాణ్యతను రైతులు పరిశీలించాలని, లైసెన్స్ ఉన్నా దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. సమావేశంలో ఏఈవోలు భవన్, శ్రావ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మద్దిరాల, జూన్ 14: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల గ్రామానికి చెందిన ముసిగుంపుల సోమయ్యకు చెంది పాడి గేదె గ్రామ శివారులో సోమవారం మేత మేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిని విద్యుదాఘాతంతో మృతి చెందింది. రూ.50వేల విలువైన గేదె మృతి చెందిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు కోరారు.

'నాయకుల కబ్జాలో డీఫారెస్టు భూములు'

మేళ్లచెర్వు, జూన్ 14: ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉన్న డీఫారెస్టు భూములు రాజకీయ నాయకుల కబ్జాలో ఉన్నాయని డీవైయఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు భావన ఆదినారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. శుక్రవారం మేళ్లచెర్వులో ఆయన మాట్లాడుతూ భూకబ్జాదారులకు అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. డీఫారెస్టు భూములను పేదలకు పంచాలని, భూఆక్రమాలపై పేదల పక్షాన డీవైఎఫ్ఐ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.

● డీఫారెస్టు భూమిని సాగుచేసుకుని జీవిస్తున్న దళితులకు ఆ భూమి అందజేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న అన్నారు. మండలంలోని వేపలమాదారం గ్రామం రెవెన్యూ పరిధిలో ఉన్న 40ఎకరాల డీఫారెస్టు భూములను ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఈ భూమిపై 60దళిత కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని అన్నారు. దళితులకు భూమి పట్టాలు ఇచ్చే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో చింతా వినయ్, అంజనేయులు, రవి, ప్రసాద్, బాలచందర్, చంద్రయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భూఆక్రమణను అడ్డుకోవాలి

చిలుకూరు, జూన్ 14: మండలంలోని చెన్నారిగూడెం గ్రామ శివారులో తన పట్టా భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని రైతు కొండయ్య తెలిపారు. తన భూమిని కాపాడాలని కోరుతూ తహసీల్దార్ ధ్రువకుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తన భూమిలో ఉన్న బండపై కొందరు మట్టిపోసి ఆక్రమిస్తున్నారని రైతు తెలిపారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరాడు.

లింకు రోడ్లను పరిశీలించిన అధికారులు

గరిడేపల్లి, జూన్ 14: మండలంలోని కల్మలచెర్వు నుంచి సోమ్లా తండా, సీత్లతండా, బొత్తలపాలెం, చెవ్వారిగూడెం, పాలకవీడు గ్రామాలకు లింకు రోడ్ల అభివృద్ధి కోసం భారీ నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. మండలంలోని కల్మలచెర్వు గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లను పంచాయతీరాజ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ రామకృష్ణ, ఈఈ వెంకటయ్య, డీఈ కోటిరెడ్డి, ఏఈ ప్రదీప్, సీతారాంరెడ్డి, కృష్ణప్రసాద్, మీసాల యోహాన్, చినవెంకయ్య, ప్రేమ్‌కుమార్, గిరి ఉన్నారు.



లింక్ రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

CLASSIFIEDS

గుమస్తాలు, అకౌంటెట్లు కావలెను

★ రాంలక్ష్మణ్ పారాబాయిల్డ్ మిల్లులో పనిచేయుటకు అర్హులైన గుమస్తాలు, అకౌంటెంట్లు (పురుషులు, స్త్రీలు) కావలెను. ఆసక్తి కలిగిన వారు 99124 57999, 98480 39579, 78426 21631 నెంబర్లను సంప్రదించగలరు.

AJY_152719

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని, ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/-Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413656 9985413365

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576



సంక్షిప్త సమాచారం

భానుపురి: సూర్యాపేటలోని 132/33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సూర్యాపేట వన్, టు టౌన్లతో పాటు సూర్యాపేట రూరల్‌లోశనివారం ఉదయం 6:30 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ ఎల్.శ్రీనివాసారావు తెలిపారు.

సూర్యాపేటఅర్బన్: జిల్లా కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభంకానున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఈవో సీహెచ్ వెంకటనారాయణ కోరారు. స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు, ఆండాల్ గోష్ఠి సభ్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: రక్తదానం చేసి పేదలను ఆదుకోవాలని డీఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గుపాటి బాబూరావు కోరారు. పట్టణంలో అనూష అనే గర్భిణికి ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాజేష్, రాంబాబు, గోపి, శ్రీను పాల్గొన్నారు.

● మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీలకు నాణ్యమైన చేప పిల్లలను ఇవ్వాలన్నారు. సమావేశంలో హుస్సేన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

●తెలంగాణ మలి ఉద్యమ దశ ఉద్యమకారులకు నెలకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు .శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటుచేసిన బీసీ సంఘ సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ యువతను ఆదుకోవాలన్నారు. సమావేశంలో చేపూరి నర్సింహాచారి, శ్రీను, వెంకటేశ్వర్లు, గోవిందరావు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: చింతలపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం మండలంలోని ఖాళీ స్థలాలను తహసీల్దార్ సురేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

●రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టేనని మైహోం ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మేళ్లచెర్వులోని మైహోం సిమెంట్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన ఉచిత రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జీఎం డాక్టర్లు నాగేశ్వరరావు, సాయికిరణ్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, ఏజీఎం శ్రీనివాస్, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: టీడీపీ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్రంలో దళిత మహిళకు హోంమంత్రి పదవి ఇవ్వడమే ఇందుకు నిదర్శనమ న్నారు. ఏపీ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సీఎం కావడానికి పరోక్షంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో టీడీపీకి మంచి రోజులు వచ్చాయన్నారు.

మఠంపల్లి: మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో శ్రీలక్ష్మీనృసింహుని నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

● దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య మంజూనాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెంలో గ్రామస్థులు, దాతల సహకారంతో నిర్మిస్తున్న రామాలయ, ఆంజనేయస్వామి దేవాలయ పనులను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాగునాయక్, భరత్‌నాయక్, పున్నానాయక్, రవీందర్, గోవర్ధన్ ఆలీనాయక్ పాల్గొన్నారు.

నడిగూడెం: మండలంలోని రామాపురంలో నిర్మించిన బంగారు మైసమ్మ, ఎల్లమ్మ దేవతల ఉత్సవాలను ఈనెల 15, 16వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు ఎం.రాంబాబు, కోశాధికారి శ్యాంలు శుక్రవారం తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామన్నారు

● కోదాడ మండలంలోని కూచిపూడి గ్రామంలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించే సుదర్శన హోమానికి యాదగిరిగుట్ట ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మీనరసింహాచార్యులను ఆహ్వానించినట్లు సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ నిర్వాహకుడుసాయిబాబా తెలిపారు.

అనంతగిరి: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు కోరారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన్‌కల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించే బడిబాట కార్యక్రమంలో పాల్గొనడానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరవుతున్నట్లు ఎంపీడీవో సునీత తెలిపారు., సభా వేదిక ప్రాంతాన్ని జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్‌డీవో పీడీ మధుసూదన్‌రాజు, డీఈవో అశోక్‌తో కలిసి శుక్రవారం పరిశీలించి మాట్లాడారు.

అర్వపల్లి: ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం కోరారు. శుక్రవారం అర్వపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామం నుంచి ఇసుకను యాదాద్రి పవర్ ప్లాంట్‌కు తరలిస్తుండగా, ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. సమావేశంలో నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, వేల్పుల రమేష్, సిగ నసీర్‌గౌడ్, కదం శ్రీనివాస్, మేకల రాంబాబు, బొల్లం లింగరాజు పాల్గొన్నారు.